**2nd to 4th May 2022::**

RCCE project conducted by NSS Units of st Ann's College conducted RCCE programme from 2nd to 4th May 2022.NSS volunteers of this college gave awareness to local people on COVID Appropriate Behaviour, Adolescent issues etc..







unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
In association with
UNICEF, Hyderabad
UNICEF Partnership Project
on
"Engagement of NSS in




National Service Scheme (NSS)
Visakhapatnam A.P.
National Service Scheme (NSS)
Andhra University, Visakhapatnam A.P.
HEALTHY DIET
FOR TEENAGERS
MAKE A SMART
CHOICE TO EAT HEALTHY
EAT SMART, BE SMART


HEALTHY DIET





# పౌష్టికాహారంతో వ్యాధులు దూరం...

## ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి









పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల ఆవరణలో జాతీయ సేవా పథకం మరియు యూనిసెఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పీర్ లీడర్ల శిక్షణ శిబిరంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ -- ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు, విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్లు, పీచు పదార్థాలు మరియు నీరు ఉండేలా చూసుకోవాలని. తాజా ఆకుకూరలు. కాయగూరలు. పండ్లు. పాలు పుష్కలంగా తీసుకోవాలని అన్నారు. పౌష్టికాహారంతో పాటు తగినంత శారీరక శ్రమ. ఎనిమిది గంటలకు తగ్గకుండా నిద్ర, మానసిక ప్రశాంతత కలిగిన వ్యక్తి దగ్గరకు వ్యాధులు అంత సులభంగా చేరవని అన్నారు. కోవిడ్ ను తరిమికొట్టే అంశాలను గురించి ఆమె చర్చించారు. తదుపరి వ్యాక్సినేషన్ పై బాల్య వివాహాలపై మరియు ఎనీమియాను జయించడంపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయాదేవి ప్రసంగించారు. అనంతరం అలేఖ్య. ఉమా. త్రివేణి. సిరి. రోషన్ బేగం. లావణ్య నాయకత్వంలో స్థానిక బాపూజీ కాలనీ.ప్రియదర్శిని కాలనీ. ఉప్పర కాలనీ. జై ఆంధ్ర కాలనీ తదితర ప్రాంతాలలో పీర్ లీడర్లు పౌష్టికాహారం పై బాల్య వివాహాల పై ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరిచారు. శిక్షణను ప్రచారాన్ని అనసూయ దేవి సమన్వయం చేశారు,








# బాల్య వివాహాలు అన్ని అనర్థాలకు మూలం...







## వై అనసూయాదేవి

బాల్య వివాహాలు అన్ని అనర్థాలకు మూలమని సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయాదేవి అన్నారు. స్థానిక పారిశ్రామిక ప్రాంతంలోని బాపూజీ కాలనీలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం లో ఆమె మాట్లాడుతూ- బాల్య వివాహాల వల్ల బాలల చదువు మధ్యలోనే ఆగిపోతోందని, వారి కెరియర్ దెబ్బతింటోందని, అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, చిన్న వయసులోనే కుటుంబ బరువు బాధ్యతలు మోయవలసి వస్తోందని, పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంతో పుడుతున్నారని, వీటన్నిటికంటే ముఖ్యంగా ఆయు ప్రమాణం తగ్గుతోందని ఆమె అన్నారు. బాల్య వివాహాలు అన్ని అనర్థాలకు మూలమని అన్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, బాల్య వివాహాలు చెయ్యకూడదని అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాల్యవివాహాలను ఆపవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీర్ లీడర్లతో పాటు స్థానిక మహిళలు కూడా పాల్గొన్నారు. ఈ ప్రచారానికి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఈ ప్రచారం లో పాల్గొన్న వారిని జాతీయ సేవా పథకం యూనివర్సిటీ సమన్వయకర్త డాక్టర్. ఎస్. హరినాథ్ మరియు జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు.









# పౌష్టికాహారంతో వ్యాధులు దూరం



ఆహారపు అలవాట్లను చిత్ర పటాల ద్వారా వివరిస్తున్న భాగ్యలక్ష్మి, అనసూయదేవి

**ప్రజాశక్తి - ములగాడ :** పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల ఆవరణలో జాతీయ సేవా పథకం, యూనిసెఫ్ ఆధ్వర్యాన నిర్వహించిన పీర్ లీడర్ల శిక్షణ శిబిరంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిరోజూ మనం తీసుకునే ఆహారంలో కార్బొహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు, విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్లు, పీచు పదార్థాలు, నీరు ఉండేలా చూసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, పాలు పుష్కలంగా తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారంతో పాటు తగినంత శారీరక శ్రమ, ఎనిమిది గంటలకు తగ్గకుండా నిద్ర, మానసిక ప్రశాంతత కలిగిన వ్యక్తి దగ్గరకు వ్యాధులు అంత సులభంగా చేరవని చెప్పారు. కోవిడ్‌ను తరిమికొట్టే అంశాలను గురించి ఆమె చర్చించారు. తదుపరి వ్యాక్సినేషన్‌పై, బాల్య వివాహాలపై, ఎనీమియాను జయించడంపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి ప్రసంగించారు. అనంతరం అలేఖ్య, ఉమ, త్రివేణి, సిరి, రోషన్ బేగం, లావణ్య నాయకత్వంలో బాపూజీ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, ఉప్పర కాలనీ, జై ఆంధ్ర కాలనీ తదితర ప్రాంతాలలో పీర్ లీడర్లు పౌష్టికాహారంపై, బాల్య వివాహాలపై ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరిచారు.

ప్రజాశక్తి Tue, 03 May 2022
epaper.prajasakti.com/c/67805611

# నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలి


కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి, అనసూయ

**మల్కాపురం:** వ్యాధుల నుంచి దూరంగా ఉండాలంటే నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఆవరణలో శిక్షణ శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్,కొవ్వు పదార్థలు,విటమిన్స్,మినిరల్స్,ప్రొటీన్లు,పీచు పదార్థాలు,పాలు,గుడ్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితానికి నిత్యం యోగ,వ్యాయామం చేస్తుండాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అలేఖ్య,త్రివేణి,సిరి,రోషన్‌బేగం తదితరులు కళాశాల సమీపాన బాపూజీ కాలనీ,ప్రియదర్శినికాలనీ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి అక్కడ వారికి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.




సాక్షి Tue, 03 May 2022
https://epaper.sakshi.com/c/67803371

# ప్రజలు కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి:









ప్రజలు కోవిడ్ పట్ల మరియు వేసవిలో సంభవించే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథకం వాలంటీర్లు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ మేరకు పారిశ్రామిక ప్రాంతం బాపూజీ కాలనీ, జనతా కాలనీ, ప్రియదర్శిని కాలనీ, ప్రకాష్ నగర్, ఉప్పర కాలనీ, రామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఈ ప్రచార నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లను వేయించుకోవాలని. ఈ ప్రచారంలో జాతీయ సేవా పథక వాలంటీర్లు రోషన్ బేగం, సిరి, అలేఖ్య, త్రివేణి, లావణ్య, ఉమా లు చేపట్టారు. వీరు దాదాపుగా ఎనిమిది వందల మందిని వ్యక్తిగతంగా కలిసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయా దేవి సమన్వయం చేశారు. ఈ ప్రచారంలో పాల్గొన్న వారందరినీ ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎస్ హరినాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి లు అభినందించారు.

NEWS 99 DAILY న్యూస్ 99 NEWS 99 DAILY



# ప్రజలు కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

గాజువాక (విజయభానున్యూస్ ): ప్రజలు కోవిడ్ పట్ల మరియు వేసవిలో సంభవించే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథకం వలంటీర్లు మంగళ వారం ఇంటింటా ప్రచారం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లను వేయించుకోవాలని వారు ప్రచారం చేశారు. పారిశ్రామిక ప్రాంతంలోని బాపూజీ కాలనీ, జనతా కాలనీ, ప్రియదర్శిని కాలనీ, ప్రకాష్ నగర్, ఉప్పర కాలనీ, రామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఈ ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో జాతీయ సేవా పథక వలంటీర్లు రోషన్ బేగం, సిరి, అలేఖ్య, త్రివేణి, లావణ్య, ఉమా చేపట్టారు. వీరు దాదాపుగా ఎనిమిది వందల మందిని వ్యక్తిగతంగా కలిసి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి సమన్వయం చేశారు. ఈ ప్రచారంలో పాల్గొన్న వారందరినీ ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్. ఎస్. హరినాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి అభినందించారు.



కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



విశాలాంధ్ర - మల్కాపురం: ప్రజలు కోవిడ్ పట్ల మరియు వేసవిలో సంభవించే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథకం వలంటీర్లు మంగళ వారం ఇంటింటా ప్రచారం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లను వేయించుకోవాలని వారు ప్రచారం చేశారు. పారిశ్రామిక ప్రాంతంలోని బాపూజీ కాలనీ, జనతా కాలనీ, ప్రియదర్శిని కాలనీ, ప్రకాష్ నగర్, ఉప్పర కాలనీ, రామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఈ ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో జాతీయ సేవా పథక వలంటీర్లు రోషన్ బేగం, సిరి, అలేఖ్య, త్రివేణి, లావణ్య, ఉమా చేపట్టారు. వీరు దాదాపుగా ఎనిమిది వందల మందిని వ్యక్తిగతంగా కలిసి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి సమన్వయం చేశారు. ఈ ప్రచారంలో పాల్గొన్న వారందరినీ ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్. ఎస్. హరినాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి అభినందించారు.

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ప్రజలు కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి:



ములగాడ. న్యూస్99

ప్రజలు కోవిడ్ పట్ల మరియు వేసవిలో సంభవించే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథకం వాలంటీర్లు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ మేరకు పారిశ్రామిక ప్రాంతం బాపూజీ కాలనీ, జనతా కాలనీ, ప్రియదర్శిని కాలనీ, ప్రకాష్ నగర్, ఉప్పర కాలనీ, రామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఈ ప్రచార నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లను వేయించుకోవాలని. ఈ ప్రచారంలో జాతీయ సేవా పథక వాలంటీర్లు రోషన్ బేగం, సిరి, అలేఖ్య, త్రివేణి, లావణ్య, ఉమా లు చేపట్టారు. వీరు దాదాపుగా ఎనిమిది వందల మందిని వ్యక్తిగతంగా కలిసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయా దేవి సమన్వయం చేశారు. ఈ ప్రచారంలో పాల్గొన్న వారందరినీ ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎస్ హరినాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి లు అభినందించారు.

## కోవిడ్‌పై అవగాహన

మల్కాపురం: కోవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్.భాగ్యలక్ష్మి కోరారు.కోవిడ్, సీజనల్ వ్యాధులపై మంగళవారం మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మల్కాపురం,ప్రకాష్‌నగర్,ప్రియదర్శినికాలనీ తదితర ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఎంతటి ఒత్తిడి ఉన్నా వ్యాయామం, యోగ మరిచి పోవద్దన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోవాలని కోరారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వలంటీర్లు

సాక్షి Wed, 04 May 2022 https://epaper.sakshi.com/c/67821238

## కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి – ములగాడ : ప్రజలు కోవిడ్ పట్ల, వేసవిలో సంభవించే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథకం వాలంటీర్లు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యాక్సిన్లను వేయించుకోవాలని అవగాహన కల్పించారు. పారిశ్రామిక ప్రాంతంలోని బాపూజీ కాలనీ, జనతా కాలనీ, ప్రియదర్శిని కాలనీ, ప్రకాష్ నగర్, ఉప్పర కాలనీ, రామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న జాతీయ సేవా పథక వాలంటీర్లు రోషన్ బేగం, సిరి, అలేఖ్య, త్రివేణి, లావణ్య, ఉమను ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరినాథ్, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అభినందించారు.

ప్రజాశక్తి Wed, 04 May 2022 epaper.prajasakti.com/c/

## 10th May 2022:

NSS volunteers of st Ann's Degree college who participated in RCCE campaign in industrial area of Visakhapatnam were felicitated . E.P.S.Bhagya Lakshmi , Y. Anasuya Devi and Kesava Rao appreciated the volunteers.






RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# యూనిసెఫ్ ప్రాజెక్టును విజయవంతం చేయాలి

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి




**ములగాడ. న్యూస్ 99:**

రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ పై యూనిసెఫ్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రాజెక్టును జాతీయ సేవా పథకం వాలంటీర్లు విజయవంతం చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో మంగళవారం ఆర్.సి.సి.ఇ. ప్రాజెక్టులో పనిచేస్తున్న పది మంది వాలంటీర్లను ఆమె అభినందించి మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టులో భాగంగా వివిధ కళాశాలల్లోని వాలంటీర్లు నగర మురికివాడల్లో పాడేరు వంటి గిరిజన ప్రాంతాల్లో కోవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పౌష్టికాహారం పై, వ్యాధి నిరోధక శక్తి పై, వ్యాక్సినేషన్ పై, బాల్య వివాహాలపై ప్రజలను చైతన్య పరుస్తున్నారనీ, ఇది ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి మాట్లాడుతూ...విద్యార్థులు సెలవురోజుల్లో సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కార్యాలయ ఉద్యోగి కేశవ రావు. పీర్ లీడర్లు తనూష, ఉమ, రోషన్ బేగం, కామేశ్వరి, వసంత, అలేఖ్య, ఆశ, సిరి, లావణ్య, త్రివేణి లు పాల్గొన్నారు,

# యూనిసెఫ్ ప్రాజెక్టును విజయవంతం చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి,వై.అనసూయాదేవి ,విద్యార్థులు

మల్కాపురం: రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌పై యూనిసెఫ్, ఆంధ్రా యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రాజెక్టును విజయవంతం చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల వద్ద ఆర్.సి.సి.ఇ.ప్రాజెక్టులో పని చేస్తున్న పది మంది వలంటీర్లను ఆమె అభినందించారు. కళాశాల వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రాజెక్టులో భాగంగా వివిధ కళాశాలల్లోని వలంటీర్లు నగరంలోని మురికివాడల్లో, పాడేరు వంటి గిరిజన ప్రాంతాల్లో కోవిడ్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పౌష్టికాహారం,వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Wed, 11 May 2022
https://epaper.sakshi.com/c/67960957

# యూనిసెఫ్ ప్రాజెక్టును విజయవంతం చేయాలి




విశాలాంధ్ర - మల్కాపురం: రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్‌పై యూనిసెఫ్, ఆంధ్ర యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రాజెక్టును జాతీయ సేవా పథకం వలంటీర్లు విజయవంతం చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో ఆర్.సి.సి.ఇ. ప్రాజెక్టులో పనిచేస్తున్న పది మంది వలంటీర్లను ఆమె అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కార్యాలయ ఉద్యోగి కేశవ రావు, తనూష, ఉమ, రోషన్ బేగం, కామేశ్వరి, వసంత, అలేఖ్య, ఆశ, సిరి, లావణ్య, త్రివేణి పాల్గొన్నారు.

# యునిసెఫ్ ప్రాజెక్టును విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -ములగాడ : రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌పై యునిసెఫ్, ఆంధ్ర యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రాజెక్టును జాతీయ సేవా పథకం వాలంటీర్లు విజయవంతం చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి కోరారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో ఆర్‌సిసిఇ ప్రాజెక్టులో పనిచేస్తున్న పది మంది వాలంటీర్లను ఆమె అభినందించి మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వివిధ కళాశాలల్లోని వాలంటీర్లు నగర మురికివాడల్లో, పాడేరు వంటి గిరిజన ప్రాంతాల్లో కోవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, వ్యాధి నిరోధక శక్తి, వ్యాక్సినేషన్, బాల్య వివాహాలపై ప్రజలను చైతన్య పరచడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి మాట్లాడుతూ, విద్యార్థులు సెలవురోజుల్లో సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కార్యాలయ ఉద్యోగి కేశవరావు, పీర్‌లీడర్లు తనూష, ఉమ, రోషన్ బేగం, కామేశ్వరి, వసంత, అలేఖ్య, ఆశ, సిరి, లావణ్య, త్రివేణి పాల్గొన్నారు.




ప్రాజెక్టును విద్యార్థులకు వివరిస్తున్న భాగ్యలక్ష్మి, అనసూయాదేవి


Wed, 11 May 2022
epaper.prajasakti.com/c/67961179

## 15th May 2022:

NSS Pos & Volunteers of this college participated in Yoga programme conducted by NSS cell, Andhra University on 14th May 2022 at AU Yoga village. prof. V. Krishna Mohan sir, Registrar of Andhra University graced the occasion as chief guest. Dr. S. Haranath sir , other NSS officials and volunteers participated in the programme .




In Association with
Department of Yoga & Consciousness, Andhra University
Count - Down Programme of
100


ANDHRA UNIVERSITY
NAL SERVICE SCHEME
In Association with
Yoga & Consciousness, Andhra University
ount - Down Programme of
NATIONAL DAY OF YOGA-2022
100
S Volunteers of Andhra Univer
MAHOTSAV-2022
Venue: Yoga Village, Beach Road, Visakha






# యోగాతో ఒత్తిడి దూరం: డా ఎస్ హరనాథ్

యోగతో ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా ఎస్ హరనాథ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కార్యాలయంలో శనివారం జరిగిన యోగా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, రక్త ప్రసరణ మెరుగు పడుతుందని, వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ...యోగా వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డా వి భారతి. వై అనసూయదేవి. అధ్యాపకులు. జాతీయ సేవా పథకం కార్యాలయ సిబ్బంది. వివిధ కళాశాలల వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం అంతా యోగాసనాలను. మెడిటేషన్ ను సాధన చేశారు,





**15th May 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI participated in a Review Meeting of RCCE conducted by NSS cell of AU at AU.









NSS BHAVAN
ANDHRA UNIVERSITY


unicef

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# సామాజిక సమస్యలపై జాతీయ సేవా పథకం వాలంటీర్ల చైతన్య భేరి



**ములగాడ. న్యూస్99:**
కోవిడ్ నియంత్రణ మరియు సామాజిక సమస్యలపై జాతీయ సేవా పథకం వాలంటీర్ల యూనిసెఫ్ సౌజన్యంతో విశాఖ లోని వివిధ మురికివాడల్లో, గిరిజన ప్రాంతాల్లో చైతన్య భేరిని మ్రోగించారని, వారి సేవలు శ్లాఘనీయం అని జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా ఎస్. హరనాథ్ అన్నారు. ఆదివారం స్థానిక ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కార్యాలయంలో నిర్వహించిన రిస్క్ కమ్యూనికేషన్ మరియు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ కార్యక్రమ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ - విశాఖలోని వివిధ మురికివాడల్లో 200 మంది, పాడేరు గిరిజన ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో 150 మంది మొత్తం 350 మంది సుశిక్షితులు అయిన వలంటీర్లు ఇంటింటికి వెళ్లి- కోవిడ్ నియంత్రణపై, రక్తహీనత పై, వ్యాక్సినేషన్ పై, బాల్య వివాహాల పై చక్కటి అవగాహన కలిగించారని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటివరకు వాలంటీర్లు క్షేత్ర స్థాయిలో చెప్పిన విషయాలకు అదనంగా ఇకమీదట బాలల అక్రమ రవాణా, బాలికల సంరక్షణ, మాతా శిశు సక్షేమం తదితర అంశాలపై కూడా ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. ఈ బృహత్తర ప్రాజెక్టుకు చేయూత నిస్తున్న యూనిసెఫ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నివేదికల తయారీపై కె.ఉజ్వల స్వరూప్ పలు సూచనలు చేశారు. వివిధ కళాశాలల ప్రోగ్రాం అధికారులు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై. అనసూయాదేవి, డాక్టర్. కె. మాణిక్య కుమారి, డాక్టర్. వి. భారతి, సింహాద్రి నాయుడు, డాక్టర్ సుధీర్, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ వెంకట్, డాక్టర్ శైలజ, డాక్టర్ ప్రమీల, డాక్టర్ రామారావు తదితరులు పాల్గొని తమ నివేదికలను సమర్పించారు. ఈ సమీక్ష సమావేశంలో దాదాపు 200 మంది వాలంటీర్ల పాల్గొన్నారు.

**19th May 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS participated in the inauguration of Summer camp for children conducted by Branch Library of Prakash Nagar, Malkapuram , visakhapatnam at Prakash Nagar Library on 19th May 2022. Smt. Konatala Sudha , 61st Ward Corporator graced the occasion as chief guest.











SUMMER
CAMP

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# వేసవి శిక్షణా శిబిరాలతో చిన్నారుల్లో మానసిక వికాసం

## - 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ



**ములగాడ.న్యూస్99** : చిన్నారుల్లో మానసిక వికాసానికి వేసవి శిక్షణా శిబిరాలు ఉపయోగపడతాయని 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. స్థానిక మల్కాపురం లోని ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన శిబిర ప్రారంభ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ...చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని, ఆటపాటలను, పద్యాలను, దేశభక్తిని, స్నేహాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాల ద్వారా చిన్న చిన్న కథలను చదివి, భాషా పరిజ్ఞానాన్ని, ఊహా శక్తిని పెంచుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత, న్యాయవాది జికెవి రాజు మాట్లాడుతూ...ఈ నెల 19 నుండి జూన్ నెల 30వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగుతుందని, ఈ రోజు నుండి ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక చిన్నారులకు ఉచితంగా పుస్తకాలను చదవడం, కథలు చెప్పడం, చిత్రలేఖనం, వేదికపై మాట్లాడడం, నాట్యం, పాటలు పాడడం తదితర అంశాలు పెద్దలు నేర్పుతారని, ఈ శిబిరాన్ని చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ అధికారి బివిఎస్. అప్పారావు, ప్రముఖ రచయిత కె సత్తిరాజు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు దాడి సత్యనారాయణ (డిపో) వాసు, జాతీయ సేవా పథక వాలంటీర్లు, యువత మరియు చిన్నారులు పాల్గొన్నారు

# చిన్నారుల్లో మానసిక వికాసానికి వేసవి శిక్షణా శిబిరాలు ఉపయోగపడతాయి



గాజువాక (విజయభాను న్యూస్): చిన్నారుల్లో మానసిక వికాసానికి వేసవి శిక్షణా శిబిరాలు ఉపయోగపడతాయని 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. స్థానిక మల్కాపురం లోని ప్రకాష్ నగర్ శాఖ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన శిబిర ప్రారంభ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని, ఆటపాటలను, పద్యాలను, దేశభక్తిని, స్నేహాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాల ద్వారా చిన్న చిన్న కథలను చదివి, భాషా పరిజ్ఞానాన్ని, ఊహా శక్తిని పెంచుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత, న్యాయవాది జి. కె. వి. రాజు మాట్లాడుతూ- ఈ నెల 19 నుండి జూన్ నెల 30వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగుతుందని, ఈ రోజుల్లో రోజూ ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక చిన్నారులకు ఉచితంగా పుస్తకాలను చదవడం, కథలు చెప్పడం, చిత్రలేఖనం, వేదికపై మాట్లాడడం, నాట్యం, పాటలు పాడడం తదితర అంశాలు పెద్దలు నేర్పుతారని, ఈ శిబిరాన్ని చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు, ప్రముఖ రచయిత కె. సత్తిరాజు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు దాడి సత్యనారాయణ (డిపో సత్యనారాయణ), కేబుల్ వాసు, జాతీయ సేవా పథక వాలంటీర్లు, యువత ,చిన్నారులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ ప్రారంభం

**మల్కాపురం:** పారిశ్రామిక ప్రాంతంలో పలువురు చిన్నారులకు పలు అంశాలపై ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. మల్కాపురం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో గురువారం నుంచి వచ్చే నెల 30 తేది వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చిత్రలేఖనం, దేశభక్తి గీతాలు, నీతి కథలు, మంచి మిత్రుల స్నేహం వలన ప్రయోజనాలు, పాటలు తదితర అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు.ఆసక్తిగల చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ శాఖ అధికారులు కోరారు. వేసవి క్యాంప్‌ను వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, ప్రముఖ న్యాయవాది విశ్వనాథ్‌రాజు, రచయిత కరుకు సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.



**వేసవి శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కొణతాల సుధ**

సాక్షి
Fri, 20 May 2022
https://epaper.sakshi.com/c/68137248

# చిన్నారుల్లో మానసిక వికాసానికి వేసవి శిక్షణ



ములగాడలో వేసవి శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి- ములగాడ** : చిన్నారుల్లో మానసిక వికాసానికి వేసవి శిక్షణా శిబిరాలు ఉపయోగపడతాయని 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో నిర్వహించే శిక్షణ శిబిరం ఆటపాటలను, పద్యాలను, దేశభక్తిని, స్నేహాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాల పఠనం ద్వారా భాషా పరిజ్ఞానాన్ని, ఊహా శక్తిని పెంచుకోవచ్చన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత, న్యాయవాది జి కె.వి.రాజు మాట్లాడుతూ పుస్తకాలను చదవడం, కథలు చెప్పడం, చిత్రలేఖనం, వేదికపై మాట్లాడడం, నాట్యం, పాటలు పాడడం తదితర అంశాలపై శిబిరంలో శిక్షణనిస్తానరన్నారు. సమావేశంలో గ్రంథాలయ అధికారి బివిఎస్. అప్పారావు, ప్రముఖ రచయిత కె. సత్తిరాజు, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు దాడి సత్యనారాయణ కేబుల్ వాసు, యువత, చిన్నారులు పాల్గొన్నారు

**భీమునిపట్నం** : స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. 8-15 ఏళ్ల లోపు పిల్లలకు కథలు, విజ్ఞానదాయకమైన వివిధ పుస్తకాలను చదివించారు. గ్రంథాలయాధికారి వివిజిఎస్ శంకరరావు ఆధ్వర్యంలో జూన్ 30వ తేదీ వరకు ఈ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.



భీమిలిలో విద్యార్థులకు వేసవి శిక్షణ



పెందుర్తిలో మాట్లాడుతున్న సిఐ అశోక్

**పెందుర్తి** : శాఖ గ్రంథాలయంలో మూడో రోజు వేసవి శిక్షణ శిబిరంలో పెందుర్తి సిఐ అశోక్ పాల్గొని సరస్వతి, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. శిక్షణ శిబిరాల నిర్వహణకు తనవంతు సాయం అందిస్తానన్నారు. ప్రొఫెసర్ పట్నాల సుధాకర్ నీతి నియమాలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, భారత రాజ్యాంగం పట్ల గౌరవం, మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ బి.సూర్యకళ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ వేగి శ్రీనివాసరావు, వైస్‌ప్రెసిడెంట్ పెతకంశెట్టి భూలోకం, పెద్దకోట గణేష్, ఆళ్ల మహేష్, పి నాయుడు పాల్గొన్నారు.

Fri, 20 May 2022
epaper.prajasakti.com/c/68137376

# గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ప్రారంభం

**పెందుర్తి, మే 19:** సృజనాత్మకతకు దోహద పడేలా నిర్వహిస్తున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలని సీఐ అశోక్‌కుమార్ అన్నారు. పెందుర్తి శాఖా గ్రంథాలయంలో గురువారం శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ సెలవుల్లో ఇటువంటి శిబిరాల నిర్వహణతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికి వస్తుందన్నారు. విశ్రాంత ప్రొఫెసర్ పట్నాల సుధాకర్ మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే విజ్ఞానం లభిస్తుందన్నారు. అంతకుముందు గాంధీ, సరస్వతీదేవి విగ్రహాలకు సీఐ పూలమాల వేశారు. గ్రంథాలయాధికారి బి.సూర్యకళ, వేగి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

**మల్కాపురం:** చిన్నారుల మానసిక వికాసానికి వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో శిక్షణ శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. రచయిత, న్యాయవాది జీకే రాజు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పుస్తకాలను చదివించడం, చిత్రలేఖనం, వేదికపై మాట్లాడడం, నాట్యం, పాటలు పాడడం తదితర అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. సమావేశంలో గ్రంథాలయాధికారి బీవీఎస్ అప్పారావు, సత్తిరాజు, ఈపీఎస్ భాగ్యలక్ష్మి, దాడి సత్యనారాయణ, సత్యానారాయణరాజు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న సీఐ అశోక్‌కుమార్

## గోపాలపట్నం లైబ్రరీలో...

**గోపాలపట్నం:** స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు గురువారం ప్రారంభించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయన్నారు. గ్రంథాలయాధికారి ఎన్‌వీ నరసింహం మాట్లాడుతూ జూన్ 30 వరకూ పలు అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు.

## పెదగంట్యాడలో స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

**గాజువాక:** వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో గురువారం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. ఇంగ్లిష్ నేర్చుకునే విదానం, కలిగే ప్రయోజనాలను గ్రంథాలయాధికారి శిరీష విద్యార్థులకు వివరించారు.

Date : 20/05/2022 EditionName : Visakhapatnam PageNo : 9

## 20th to 22nd May 2022:

NSS volunteers of St.Ann’s college acted as Resource persons in 2nd, 3rd & 4th days programmes in summer camp at Prakash Nagar Library, Malkapuram, visakhapatnam. The children showed much interest in group activity.




SUMMER
CAMP











# మదర్ థెరిసా పై నాటక ప్రదర్శన:

మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖా గ్రంధాలయం లో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా రెండవ రోజు ఇంగ్లీష్ భాషపై క్విజ్ పోటీ ని, ఆటలను నిర్వహించారు. మూడవ రోజు శనివారం మదర్ తెరిస్సా పై కె సత్తిరాజు నాటకాన్ని ప్రదర్శించి బాలలను ఉత్తేజపరిచారు. అనేకమంది దేశ నాయకులను గురించి కూడా ఆయన వివరించారు. బాలలకు నాట్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, గ్రంథాలయ అధికారి బివిఎస్ అప్పారావు, షగుఫ్తా అజ్మీ మరియు 42 మంది బాలలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలలను ఉత్తేజ పరిచిన ప్రముఖ రచయిత. కళాకారులు కె సత్తిరాజును జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అభినందించారు,



ABN
ఆంధ్రజ్యోతి



గోపాలపట్నంలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎన్.లలిత



గాజువాకలో శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

# ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు

**గోపాలపట్నం, మే 21:** స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా జరుగుతున్నది. జూన్ 30 వరకూ జరగనున్న ఈ విజ్ఞాన శిబిరంలో పుస్తక పఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం వంటి పలు అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎన్.లలిత గ్రంథాలయాన్ని శనివారం సందర్శించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. గ్రంథాలయాధికారి ఎన్వీ నరసింహం పాల్గొన్నారు.

## గాజువాక గ్రంథాలయంలో..

**గాజువాక:** గాజువాక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శనివారం విద్యార్థులకు రైటింగ్, డ్రాయింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి బి.చంద్రకళ పేర్కొన్నారు.

## మల్కాపురంలో..

**మల్కాపురం :** మల్కాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి సెలవులు సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు కొన్ని అంశాలను నేర్పిస్తున్నారు. దీనిలో భాగంగానే శనివారం మదర్ థెరెస్సా జీవిత విశేషాలను కవి సత్తిరాజు వివరించారు. అంతేకాకుండా బాలలకు నాట్యంలో మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బీవీఎస్ అప్పారావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి ఈవీఎస్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Date : 22/05/2022 EditionName : Visakhapatnam PageNo : 9

ఈనాడు
epaper.eenadu.net

# ఉల్లాసంగా... ఉత్సాహంగా...



గాజువాకలో విద్యార్థుల పుస్తక పఠనం

**గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే:** వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాల్లో భాగంగా గాజువాక శాఖా గ్రంథాలయంలో శనివారం చిన్నారులు ఆటపాటలు, బృంద చర్చలతో ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సామూహిక పఠనం, కథలతో సందడి చేశారు. గ్రంథాలయాధికారి చంద్రికళ పాల్గొన్నారు. ★ పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లిష్, కథల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వి.శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## సద్వినియోగంతో ప్రయోజనాలు

**గోపాలపట్నం, న్యూస్‌టుడే:** గ్రంథాలయాల వినియోగంతో పిల్లలకు అనేక ప్రయోజనాలు చేకూరతాయని, వేసవి శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి ఎస్.లలిత అన్నారు. శనివారం ఆమె గోపాలపట్నం శాఖాగ్రంథాలయాన్ని సందర్శించి... శిబిరాన్ని పరిశీలించారు.. విద్యార్థులు పఠనాసక్తి పెంచుకోవాలని, సృజనాత్మక ఆలోచనలవైపు దృష్టి మళ్లించాలన్నారు. అనంతరం చిన్నారులతో మాట్లాడారు.

**సింధియా, న్యూస్‌టుడే:** జీవీఎంసీ 61వ వార్డు గ్రంథాలయ వేసవి శిబిరంలో శనివారం చిన్నారులకు మదర్ థెరిసా సేవలు వివరించారు. రచయిత కె.సత్తిరాజు, జిల్లా ఎన్ఎస్ఎస్ పీవో రపీఎస్ భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.





గోపాలటపట్నంలో మాట్లాడుతున్న గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి లలిత; 61వ వార్డు గ్రంథాలయంలో...

Date : 22/05/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 11

ABN
ఆంధ్రజ్యోతి



గోపాలపట్నంలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎన్.లలిత



గాజువాకలో శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

# ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు

**గోపాలపట్నం, మే 21:** స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా జరుగుతున్నది. జూన్ 30 వరకూ జరగనున్న ఈ విజ్ఞాన శిబిరంలో పుస్తక పఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం వంటి పలు అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎన్.లలిత గ్రంథాలయాన్ని శనివారం సందర్శించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. గ్రంథాలయాధికారి ఎన్వీ నరసింహం పాల్గొన్నారు.

## గాజువాక గ్రంథాలయంలో..

**గాజువాక:** గాజువాక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శనివారం విద్యార్థులకు రైటింగ్, డ్రాయింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి బి.చంద్రకళ పేర్కొన్నారు.

## మల్కాపురంలో..

**మల్కాపురం :** మల్కాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి సెలవులు సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు కొన్ని అంశాలను నేర్పిస్తున్నారు. దీనిలో భాగంగానే శనివారం మదర్ థెరెస్సా జీవిత విశేషాలను కవి సత్తిరాజు వివరించారు. అంతేకాకుండా బాలలకు నాట్యంలో మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బీవీఎస్ అప్పారావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి ఈవీఎస్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Date : 22/05/2022 EditionName : Visakhapatnam PageNo : 9

**23rd May 2022:**

**NSS volunteers of St.Ann's college acted as Resource persons in 5th day of summer camp at Prakash Nagar Library. Dance & songs practice, Discussion on National leaders Smt. Konatala Sudha , corporator of 61st Ward is the chief guest of the programme. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS acted as guest of. honour.**












SUMMER
CAMP

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# నాట్యంలో శిక్షణ



**ములగాడ. న్యూస్99 :** జీవీఎంసీ 61 వ వార్డు పరిధి మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరం లో భాగంగా సోమవారం బాలలకు నాట్యంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. అంతకుముందు దేశ నాయకుల జీవిత చరిత్ర గురించి ప్రముఖ రచయిత కె. సత్తిరాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి. ఎస్. భాగ్యలక్ష్మి లు వివరించారు. అంతా బృంద గానాలను సాధన చేశారు. అనంతరం షగుఫ్తా ఆజ్మీ, నూనెల శ్వేత మరియు గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు ఆధ్వర్యంలో చిన్నారులకు నాట్యాన్ని నేర్పారు. శిబిరంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే డా మళ్ల విజయప్రసాద్ పుట్టినరోజును 61వ, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతం వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ దాడి సత్యనారాయణ. మాజీ కార్పొరేటర్ పిళ్ళా కన్నబాబు, కేబుల్ వాసు తదితరులు మరియు ఈ శిబిరంలో 45 మంది చిన్నారులు పాల్గొన్నారు.

# విజ్ఞానం...వినోదం



గీతాలాపన చేస్తున్న చిన్నారులను ఉత్తేజ పరుస్తున్న భాగ్యలక్ష్మి, తదితరులు

**మల్కాపురం:** పలువురు చిన్నారులు వేసవి సెలవులను ఎంజాయ్ చేస్తున్నారు.వారి ప్రతిభను వ్యక్తపరచడానికి గ్రంథాలయాలు వేదికలయ్యాయి. మల్కాపురం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నాలుగు రోజుల నుంచి పలు తరగతుల విద్యార్థులకు సమర్ క్యాంప్ ద్వారా సంగీతం,డ్యాన్స్, చిత్రలేఖనం,పాటలు,నీతి కథలు,మంచి స్నేహితులతో చెలిమి,దేశ నాయకుల చరిత్ర,గణితంలో మెలకువలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి,ప్రముఖ రచయిత కరుకు సత్తిరాజులు చిన్నారులకు వినోదంతో కూడిన విజ్ఞానాన్ని అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మోహన్.ఇంగ్లిష్ బోధకురాలు సమత, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 24 May 2022
https://epaper.sakshi.com/c/68215342

ABN ఆంధ్రజ్యోతి

# బాలలకు నాట్యంలో శిక్షణ



శిక్షణలో పాల్గొన్న బాలలు

**మల్కాపురం, మే 23 :** మల్కాపురం శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం పిల్లలకు నాట్యం, బృందగానాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. షగుఫ్తా ఆజ్మీ , నూనెల శ్వేత, గ్రంథాలయాధికారి బీవీఎస్ అప్పారావులు శిక్షణ ఇచ్చారు. అలాగే దేశ నాయకుల జీవిత విశేషాల గురించి రచయిత కె.సత్తిరాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి భాగ్యలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధ, మాజీ కార్పొరేటర్ పిల్లా కనకరాజు, నాయుకులు దాడి సత్యనారాయణ, గొట్టుముక్కల వెంకట సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

Date : 24/05/2022 EditionName : Visakhapatnam PageNo : 9

epaper.eenadu.net

## వేసవి శిబిరాలతో బాలల్లో వికాసం

ప్రకాశనగర్(సింధియా), న్యూస్‌టుడే: గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిబిరాలు పిల్లల్లో జ్ఞానం పెంపొందించేలా దోహదపడుతున్నాయని జిల్లా జాతీయ సేవా పథకం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. 61వ వార్డు ప్రకాశనగర్ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక శిక్షణలో ఆమె ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. రచయిత సత్తిరాజు పిల్లలకు కథలు చెప్పడం, స్ఫూర్తిదాయక జీవిత విశేషాలను వివరించారు.

Date : 24/05/2022 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo : 08

## నాట్యంలో శిక్షణ

**విశాలాంధ్ర – మల్కాపురం:** స్థానిక ప్రాంత పరిధి 61 వ వార్డు స్థానిక ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరం లో సోమవారం బాలలకు నాట్యంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. అంతకుముందు దేశ నాయకుల జీవిత చరిత్ర గురించి ప్రముఖ రచయిత కె. సత్తిరాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి. ఎస్. భాగ్యలక్ష్మి వివరించారు. అంతా బృంద గానాలను సాధన చేశారు. అనంతరం షగుఫ్తా ఆజ్మీ, నూనెల శ్వేత మరియు గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు ఆధ్వర్యంలో చిన్నారులకు నాట్యాన్ని నేర్పారు. శిబిరంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్ పుట్టినరోజును 61వ, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిళ్ళా కన్నబాబు, వార్డు నాయకులు డిపో సత్యనారాయణ, కేబుల్ వాసు తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో 45 మంది చిన్నారులు పాల్గొన్నారు.

**24th & 26th May 2022:**

NSS volunteers of St.Ann's college acted as Resource persons in 6th,7th & 8th days of Summer camp at Prakash Nagar Library on Patriotism and National leaders, Wealth from the Waste activity& Book Reading, Story telling , Games and Know your Body parts are some of the activities to the students.




CAMP
వేసవి విజ్ఞాన శిబిరము
కథలు... కథనాలు... సృజనాత్మక కృత్యాలు

## విజయభాను

# చిన్నారులు దేశభక్తిని అలవరుచుకోవాలి



గాజువాక (విజయభాను న్యూస్ ): విద్యార్థి దశలోనే చిన్నారులు దేశభక్తిని అలవరచు కోవాలని ప్రముఖ రచయిత కె. సత్తిరాజు అన్నారు ప్రకాష్ నగర్ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడుతూ -ఎందరో నాయకుల త్యాగం వల్ల దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారిని చిన్నారులు స్ఫూర్తిగా తీసు కోవాలని అన్నారు. అనేక మంది నాయకుల జీవిత చరిత్రల గురించి ఆయన వివరిం చారు. అనంతరం చిన్నారులు దేశ నాయకుల వలె వేషధారణ చేసి అహూతు లను అలరించారు.

ఈ కార్యక్రమంలో...

షగుఫ్తా ఆజ్మీ మరియు ఎన్. శ్వేత చిన్నారులకు నాట్యాన్ని నేర్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు స్థానికులు పాల్గొన్నారు.

# దేశభక్తిని అలవరుచుకోవాలి: సత్తిరాజు



విశాలాంధ్ర - మల్కాపురం: విద్యార్థి దశలోనే చిన్నారులు దేశభక్తిని అలవరచు కోవాలని ప్రముఖ రచయిత కె. సత్తిరాజు అన్నారు ప్రకాష్ నగర్ శాఖ గ్రంథాలయం లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడుతూ –ఎందరో నాయకుల త్యాగం వల్ల దేశానికి స్వాతం త్ర్యం వచ్చిందని, వారిని చిన్నారులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనేక మంది నాయకుల జీవిత చరిత్రల గురించి ఆయన వివరించారు. అనంతరం చిన్నారులు దేశ నాయకుల వలె వేషధారణ చేసి ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో షగుఫ్తా ఆజ్మీ మరియు ఎన్. శ్వేత చిన్నారులకు నాట్యాన్ని నేర్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు స్థానికులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
బుధవారం । 25 । మే । 2022 సాక్షి

# విజ్ఞానం.. వికాసం



గోపాలపట్నం క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ శిక్షణ పొందుతున్న బాలికలు



సమరయోధుల చరిత్ర పుస్తకాలు చూపుతున్న చిన్నారులు



స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కల్పిస్తున్న శ్వేతరాజ్



తయారు చేసిన వస్తువులతో విద్యార్థులు



గోపాలపట్నం క్రీడా ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న బాలురు

**మల్కాపురం:** వేసవి సెలవుల్లో చిన్నారుల సమయం వృథా కాకుండా గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. చిన్నారులకు విజ్ఞానం అందించడంతో పాటు వారిలో ప్రతిభను వెలికి తీస్తున్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో మంగళవారం టీచర్ శ్వేతరాజ్ చిన్నారులకు ఇంగ్లిష్ బోధనపై మెలకువలు,గ్రామర్ బోధన చేశారు. గ్రంథాలయ అధికారి అప్పారావు, ప్రముఖ రచయిత కరుకు సత్తిరాజు స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించారు.కార్యక్రమం అనంతరం చిన్నారులు పలు జానపద గీతాలకు నృత్యాలు చేశారు.

### ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ పోటీలు

**గోపాలపట్నం:** గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు ఆర్ట్స్, క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ విధమైన పోటీలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయాధికారి ఎస్‌వీ నరసింహం చెప్పారు. విద్యార్థులు కాగితాలతో తయారు చేసిన వస్తువులు బాగున్నాయని అభినందించారు. కార్యక్రమంలో సతీష్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది గౌరి, సంతోష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

● గోపాలపట్నం బాలికల హైస్కూల్లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమయింది. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు విద్యార్థులకు పలు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. తొలి రోజు క్రీడా ప్రాంగణం చుట్టూ నాలుగు రౌండ్లు నడక అయిన తర్వాత వాలీబాల్ నేర్పిస్తున్నారు. కొందరు విద్యార్థులకు పీడీలు ఆట ఆడే విధానాన్ని వివరించారు. విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో ఆడే అవకాశం చాలా తక్కువగా ఉంటోందని.. ఈ విధంగా ఆటలు నేర్చుకోవడం ఉత్సాహంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

సాక్షి Wed, 25 May 2022
https://epaper.sakshi.com/c/68241350







## 27th May 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, acted as Resource person in 9th day of Summer camp at Prakash Nagar Library on 27th May 2022. Talks on Role of children in the development of a Nation, Values like discipline & Dance, Story telling, wealth from the Waste etc are the activities of 9th day., Kiran from Sainik school, Korukonda , Shagufta Azmi and Swetha Raj are also acted as Resource persons.




జ్ఞాన శిబిరము
సృజనాత్మక కృత్యాలు
జిల్లా గ్రంథాలయ సంస్థ, విశాఖపట్నం.
O-2
INDIAN NAVY

# బాలలే దేశ సంపద: ఇపీఎస్ భాగ్యలక్ష్మి

**ములగాడ.న్యూస్ 99** : బాలలే దేశసంపదని, వారు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటేనే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం లో శుక్రవారం ఆమె మాట్లాడుతూ...బాలల్లో సృజనాత్మకత ఇటీవలి కాలంలో బాగా పెరిగిందని, దానికి తగిన విధంగా చిన్నారులకు శిక్షణ ఉండాలని అన్నారు. పాడైపోయిన సైకిల్ ట్యూబ్ లతో ఆడుకునే రోజులు పోయి, యూట్యూబ్ తో ఆడుకునే రోజులు వచ్చాయని అన్నారు. సమావేశంలో కోరుకొండ సైనిక స్కూల్ విద్యార్థి కిరణ్-క్రమశిక్షణ, దేశభక్తి, మంచి అలవాట్లు తదితర అంశాలపై చిన్నారులను ఆకట్టుకునే విధంగా వివరించారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ ఎన్. శ్వేత, షగుఫ్తా ఆజ్మీ ల పర్యవేక్షణలో బాలలు అనేక కథలు చదివి, ఇతరులకు చెప్పారు. నాట్యం ప్రదర్శించారు. వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే వస్తువులు తయారు చేశారు. ముఖ్యంగా వారు చేసిన పెన్ స్టాండ్, గన్, పూల బుట్ట ఎంతో అందంగా ఉండి పలువురి ప్రశంసలు పొందాయి. రిసోర్స్ పర్సన్ కె సత్తిరాజు తయారు చేసిన నౌక యొక్క నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో బాలలు చురుకుగా పాల్గొన్నారు.



# అక్షర జ్ఞానంతో వెలుగు



చిన్నారులకు సైనికులు అందించే సేవలను వివరిస్తున్న భాగ్యలక్ష్మి

మల్కాపురం: మన కోసం.. మన దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇండియన్ ఆర్మీ,నేవీ,ఎయిర్‌ఫోర్స్,కోస్టుగార్డు అందిస్తున్న సేవలను చిన్నారులకు వివరించారు. అలాగే నృత్యంలో చిన్నారులకు శిక్షణ ఇచ్చారు.



చిన్నారులకు నృత్యం నేర్పుతున్న శిక్షకురాలు

సాక్షి Sat, 28 May 2022
https://epaper.sakshi.com/c/68293715

# బాలలే దేశ సంపద

**విశాలాంధ్ర– మల్కాపురం :** బాలలే దేశసంపదని, వారు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటేనే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్య లక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం లో శుక్రవారం ఆమె మాట్లాడుతూ– బాలల్లో సృజనాత్మకత ఇటీవలి కాలంలో బాగా పెరిగిందని, దానికి తగిన విధంగా చిన్నారులకు శిక్షణ ఉండాలని అన్నారు. పాడైపోయిన సైకిల్ ట్యూబ్ లతో ఆడుకునే రోజులు పోయి, యూట్యూబ్ తో ఆడుకునే రోజులు వచ్చాయని అన్నారు. సమావేశంలో కోరుకొండ సైనిక స్కూల్ విద్యార్థి కిరణ్– క్రమశిక్షణ, దేశభక్తి, మంచి అలవాట్లు తదితర అంశాలపై చిన్నారులను ఆకట్టుకునే విధంగా వివరించాడు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ ఎన్. శ్వేత, షగుఫ్తా ఆజ్మీ ల పర్యవేక్షణలో బాలలు అనేక కథలు చదివి, ఇతరులకు చెప్పారు. నాట్యం ప్రదర్శించారు. వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే వస్తువులు తయారు చేశారు. ముఖ్యంగా వారు చేసిన పెన్ స్టాండ్, గన్, పూల బుట్ట ఎంతో అందంగా ఉండి పలువురి ప్రశంసలు పొందాయి. రిసోర్స్ పర్సన్ శ్రీ కె. సత్తిరాజు తయారు చేసిన నౌక యొక్క నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో బాలలు చురుకుగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శనివారం 28 మే 2022



సమావేశంలో మాట్లాడుతున్న ఇపిఎస్ భాగ్యలక్ష్మి

# బాలలే దేశ సంపద

**ప్రజాశక్తి– ములగాడ :** బాలలే దేశసంపద అని, వారు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటేనే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. ప్రకాష్‌నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. బాలల్లో సృజనాత్మకత పెరిగిందన్నారు. దానికి తగిన విధంగా చిన్నారులకు శిక్షణ ఉండాలన్నారు. పాడైపోయిన సైకిల్ ట్యూబ్‌లతో ఆడుకునే రోజులు పోయి, యూట్యూబ్‌తో ఆడుకునే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోరుకొండ సైనిక స్కూల్ విద్యార్థి కిరణ్ పాల్గొని క్రమశిక్షణ, దేశభక్తి, మంచి అలవాట్లు తదితర అంశాలపై చిన్నారులకు వివరించారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ ఎస్.శ్వేత, షగుఫ్తా ఆజ్మీల పర్యవేక్షణలో బాలలు అనేక కథలు చదివి, ఇతరులకు చెప్పారు. నాట్యం ప్రదర్శించారు. వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే వస్తువులు తయారు చేశారు. ముఖ్యంగా వారు చేసిన పెన్ స్టాండ్, గన్, పూలబుట్ట పలువురి ప్రశంసలు పొందాయి. రిసోర్స్ పర్సన్ కె.సత్తిరాజు తయారు చేసిన నౌక నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**28th May 2022:**

RCCE project phase - 2 conducted by NSS volunteers of st Ann's Degree college for women on 28th May 2022.Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI Supervised the programme.






epaper.eenadu.net

# పరిశుభ్రతతో ఆరోగ్య సమాజం



ర్యాలీలో పాల్గొన్న పొదుపు సంఘాల ప్రతినిధులు

గాజువాక, న్యూస్‌టుడే: మహిళలు విధిగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని సభ్యులు సూచించారు. జీవీఎంసీ యూసీడీ, మెప్మా ఆధ్వర్యంలో శనివారం గాజువాకలో అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత నిర్వహణ దినం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జోనల్ కార్యాలయం నుంచి మున్సిపల్ రోడ్డు మీదుగా ప్రదర్శన కొనసాగింది. యూసీడీ సేవలు కొండేశ్వరి, అమన్‌రాజు, హెచ్‌ఆర్‌పీలు సత్యవతి, లక్ష్మీ ప్రసన్న, గీతా అన్నపూర్ణ, శ్రీదేవి, సత్యవాణి, నాగమణి, రాజేశ్వరి మాట్లాడుతూ కౌమారంలో భౌతిక మార్పులు గమనించి అందుకు అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యూసీడీ ప్రతినిధులు ఒమ్మి సూర్యనారాయణ పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంత కొండవాలు కాలనీల్లో శనివారం సెయింట్ ఆన్స్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం వాలంటీర్లు ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ పీవో వై.అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్, న్యూస్‌టుడే: యాదవజగ్గరాజుపేట, నర్సింగరావుపాలెం, పకీరుతక్యా అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకుల ఆధ్వర్యంలో శనివారం కిశోర బాలికలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ సరిత, నిర్వాహకులు జ్యోతి, సుగుణ, అప్పలనర్సమ్మ, సత్యకళ, బేగం, శాంతి తదితరులు పాల్గొన్నారు.



యాదవజగ్గరాజుపేట అంగన్‌వాడీ కేంద్రంలో..

Date : 29/05/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 11

# ఆరోగ్యంపై ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అవగాహన

**ములగాడ.న్యూస్99 :** వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాతా–శిశు ఆరోగ్యం, పౌష్టికాహారం ఇతర ఆరోగ్య విషయాలపై జాతీయ సేవా పథక కార్యకర్తలు యూనిసెఫ్ సౌజన్యంతో శనివారం పారిశ్రామిక ప్రాంతంలో ఇంటింటి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక వాలంటీర్లు ఈ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా వీరు రెండు వందల ఇళ్ళ ను సందర్శించి ఆరోగ్య అవగాహన కలిగించారు. వీరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయదేవి లు అభినందించారు.




# పౌష్టికాహారంతో ఆరోగ్యం

మల్కాపురం: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మాతా శిశు ఆరోగ్యం,పౌష్టికాహారం ఆవశ్యకతపై సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు అవగహన కల్పించారు. యూనిసెఫ్ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు ఇందిరాకాలనీ, ఇండస్ట్రియల్‌కాలనీలో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధికారులు

సాక్షి Sun, 29 May 2022
https://epaper.sakshi.com/c/68312858

**29th & 30th May 2022:**

NSS volunteers of St.Ann's college acted as Resource persons in Hand Painting and story reading & conducted Painting competition are the activities on 11th & 12th days of Summer camp at Prakash Nagar Library.





**30th May 2022:**

RCCE conducted  by NSS volunteers of st Ann's Degree college for women on 30th May 2022








National Service Scheme (NSS)
Andhra University, Visakhapatnam A.P.
MAKE A SMART CHOICE TO EAT HEALTHY
EAT SMART, BE SMART


National Service Scheme (NSS)
Andhra University, Visakhapatnam A.P.
HEALTHY DIET
FOR TEENAGERS
MAKE A SMART CHOICE TO EAT HEALTHY
EAT SMART, BE SMART
Carrots
Lettuce
Germinated food source
Milk
Cheese
Yogurt
Calcium food
Apples
Grapes
Pomegranate


HEALTHY DIET
FOR TEENAGERS


HEALTHY DIET
FOR TEENAGERS

## 31st  May 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, acted as Resource person in 13th day activities in summer camp at Prakash Nagar Library on 31st May 2022. Sri B. Satyanandam garu acted as Resource person and spoke on Builders of Modern India and industries in public sector. Satti Raju garu, , Shagufta Azmi , Hyma Yl and Swetha Raj participated in the programme. The children participated in Painting competition on Pollution free city.




We Love Reading
చదవడం మాకిష్టం








# గ్రంథాలయంలో బాలలకు చిత్రలేఖన పోటీలు:

మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చిత్రలేఖన పోటీలను, చేతులపై చిత్రాలను వేసే పోటీని నిర్వహించారు. పోటీలను ప్రముఖ కవి కె. సత్తిరాజు ప్రారంభించారు. ఈ పోటీలలో పాల్గొన్న వారికి, విజేతలకు పర్యావరణ దినోత్సవం నాడు బహుమతులను అందజేస్తారు. ఈ పోటీలకు న్యాయ న్యాయనిర్ణేతలుగా ప్రముఖ కార్మిక నాయకులు, రచయిత బి. సత్యానందం జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి., యువజన నాయకులు షగుప్తా అజ్మీ, శ్వేత రాజ్, వై. హైమవతీశ్వరి వ్యవహరించారు. అనంతరం వివిధ దేశ నాయకుల గురించి, ప్రభుత్వ రంగ సంస్థల గురించి బి. సత్యానందం బాలలకు వివరించారు. పరిశ్రమలు ఆధునిక దేవాలయాలనీ, వాటిని కాలుష్యం లేకుండా ప్రభుత్వ రంగంలో నిర్మించి అనేక మందికి ఉపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ప్రముఖ దినోత్సవాలను గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రముఖ దినోత్సవాలపై క్విజ్ ను నిర్వహించారు. అంతా దేశభక్తి గీతాలను ఆలపించారు,









# బాలలకు చిత్రలేఖన పోటీలు



ములగాడ (విజయభాను న్యూస్ ): పశ్చిమ నియోజకవర్గం మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చిత్రలేఖన పోటీలను, చేతులపై చిత్రాలను వేసే పోటీని నిర్వహించారు. పోటీలను ప్రముఖ కవి కె. సత్తిరాజు ప్రారంభించారు.

ఈ పోటీలలో పాల్గొన్న వారికి, విజేతలకు పర్యావరణ దినోత్సవం నాడు బహుమతులను అందజేస్తారు.

ఈ పోటీలకు న్యాయ న్యాయనిర్ణేతలుగా ప్రముఖ కార్మిక నాయకులు, రచయిత బి. సత్యానందం జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి యువజన నాయకులు షగుఫ్తా అజ్మీ, శ్వేత రాజ్, వై. హైమవతీశ్వరి వ్యవహరించారు.

అనంతరం వివిధ దేశ నాయకుల గురించి, ప్రభుత్వ రంగ సంస్థల గురించి బి. సత్యానందం బాలలకు వివరించారు. పరిశ్రమలు ఆధునిక దేవాలయాలని, వాటిని కాలుష్యం లేకుండా ప్రభుత్వ రంగంలో నిర్మించి అనేక మందికి ఉపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ

ప్రముఖ దినోత్సవాలను గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.

ప్రముఖ దినోత్సవాలపై క్విజ్ ను నిర్వహించారు. అంతా దేశభక్తి గీతాలను ఆలపించారు.

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21
న్యూస్99
తెలుగు దినపత్రిక

# బాలలకు చిత్రలేఖన పోటీలు



**ములగాడ.న్యూస్99 :** మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖ గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చిత్రలేఖన పోటీలను, చేతులపై చిత్రాలను వేసే పోటీని నిర్వహించారు. పోటీలను ప్రముఖ కవి కె. సత్తిరాజు ప్రారంభించారు. ఈ పోటీలలో పాల్గొన్న వారికి, విజేతలకు పర్యావరణ దినోత్సవం నాడు బహుమతులను అందజేస్తారు. ఈ పోటీలకు న్యాయ న్యాయనిర్ణేతలుగా ప్రముఖ కార్మిక నాయకులు, రచయిత బి. సత్యానందం జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి., యువజన నాయకులు షగుఫ్తా అజ్మీ, శ్వేత రాజ్, వై. హైమవతీశ్వరి వ్యవహరించారు. అనంతరం వివిధ దేశ నాయకుల గురించి, ప్రభుత్వ రంగ సంస్థల గురించి బి. సత్యానందం బాలలకు వివరించారు. పరిశ్రమలు ఆధునిక దేవాలయాలనీ, వాటిని కాలుష్యం లేకుండా ప్రభుత్వ రంగంలో నిర్మించి అనేక మందికి ఉపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి– ప్రముఖ దినోత్సవాలను గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రముఖ దినోత్సవాలపై క్విజ్ ను నిర్వహించారు. అంతా దేశభక్తి గీతాలను ఆలపించారు